యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018 - 2020
RNI APTEL / 2006 / 17980 Website : christavanaadu.weebly.com


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

| సంపుటి :13 | సంచిక : 7 | 2018 నవంబర్ 16-30 | పేజీలు : 8 | వెల : ₹ 5 |
|---|---|---|---|---|
| Vol | No | November | Pages | Rs |

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM Post Box No. : 2, Adarsh Nagar (Po), Visakha - 530 040

● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu ఎడిటర్ : వై.కనకరాజు
● Christavanaadu App @ Play Store Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513




## ప్రసిద్ధుడు

ప్రపంచ జనాంగాలలో యూదులదో ప్రత్యేక శైలి. అది వారి జీవనంలోను రచనల్లోను ఉందన్నది పరిశుద్ధ గ్రంథం ద్వారా సుస్పష్టం. పరిశుద్ధ గ్రంథంలో యూదులకు గొప్ప ఆధిక్యత ఇవ్వబడింది.' దేవోక్తులు యూదుల పరము చేయ బడెను' అన్నది ఒకటైతే ఆ జాతినుంచే లోకరక్షకుడు వస్తాడన్నది మరొకటి. దేవుని గూర్చి తెలుసుకోవాలన్నా, దేవుని చూడాలన్నా రెం డింటికి యూదా జాతే కారణంగా కన్పడుట మనకు ఆశ్చర్యంగానే కన్పడవచ్చు.. కాని, అది దేవుని ప్రణాళికన్నది పరిశుద్ధ గ్రంథం చదివి గ్రహిస్తే సులువుగానే గ్రహించగలం.

దేవుడు సర్వలోకులకు తండ్రని పరిశుద్ధ గ్రంథం బయల్ప రచింది. తన్నుగూర్చి తన బిడ్డలైన వారందరికీ తెలిపేం దుకు లోకంలో ఓ జనాంగమైన ఇశ్రాయేలు వారిని దేవుడు తొలుత ఏర్పాటు చేసుకున్నారు. వారిలో ఓ జాతే యూదా. అట్టి **యూదా వారిలో దేవుడు 'ప్రసిద్ధుడు'** అన్న పరిశుద్ధ గ్రంథం మాటనే మీరు పైన చదివారు. **2**లో



జీవితంలో ధనం కోల్పోతే కొంత కోల్పోయినట్లే.. కాని, వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్లే
- స్వామి వివేకానంద



దేవునిచే వాడబడే సేవకులుగానే మనం ఉండాలి. దేవున్నే వాడుకొనే సేవకులుగా మనం ఉండరాదు.
- బిషప్ ఎం.ఎ.పాల్
విశాఖపట్నం.



నమ్మినోన్ని మోసం చేయటం తప్పు... మోసాన్ని నమ్మడం ఇంకా తప్పు
- వెంకటేష్
'గోపాల గోపాల' చిత్రంలో

## జగ్గారెడ్డి ముమ్మర ప్రచారం..

తెలంగాణ, సంగారెడ్డి జిల్లా

● పాల్గొంటున్న కుటుంబీకులు! ● క్రైస్తవనాయకులతో కూడిక

సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగ్గారెడ్డి ముమ్మర ప్రచారం గావిస్తున్నారు. ప్రచారంలో ఆయన భార్య, కుటుంబీకులూ పాల్గొంటు కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రజలకు చేయబోయే మేళ్లను గురించి తెలుపుతున్నారు. ర్యాలీలు చేస్తూ ఆకట్టుకుంటున్నారు.








## 'తిత్లీ' తుఫాన్ బాధితులకు 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' వ్యవస్థాపకులు బిషప్ ఎం.మోహనరావు దంపతుల సహకారం



6లో

## సంగారెడ్డి జిల్లాలో చింతా ప్రభాకర్ ప్రచారం!

తెలంగాణ

● పాల్గొంటున్న కార్యకర్తలు! ● సహకరిస్తున్న సేవకులు!


సంగారెడ్డి జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చింతా ప్రభాకర్ ప్రచారంలోఅన్ని వర్గాలవారిని కలుస్తూ ప్రచారంలో ముందుకెళ్తున్నారు. ప్రచారంలో స్థానిక కార్యకర్తలతోబాటు అనుయాయులు, సేవకులు పాల్గొంటూ ఓటర్లను తమ పార్టీకే ఓటు వేయాల్సిందిగా కోరుతున్నారు.




తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి.. 'క్రైస్తవనాడు' ప్రధాన కార్యాలయమున్న సదాశివ్‌పేట్ పట్టణం సంగారెడ్డి జిల్లాకు చెందినది. అందువల్ల ఆ ప్రాంతానికి ఇప్పటివరకు ఎమ్మెల్యేలుగా పనిచేసిన శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) గారిని గురించి, శ్రీ చింతా ప్రభాకర్ గారిని గురించి ఈ పేపర్లో ఇవ్వడం జరిగింది. పాఠకులిది గమనించగలరు.

వరంగల్

## అన్ని రకాల క్రైస్తవ సాహిత్యం లభించే... అక్షయ బైబిల్ హౌజ్




వరంగల్‌లో అక్షయ బైబిల్ హౌజ్‌లో క్రైస్తవ సాహిత్యంతోబాటు సంఘావసరాలకు కావలసిన అన్ని రకాల వస్తువులు లభిస్తాయి. వ్యవస్థాపకులు బ్రదర్ అనిల్ కుమార్ అందుబాటు ధరలకే అన్ని రకాల వస్తువులు అందిస్తూ జిల్లా వ్యాప్తంగా క్రైస్తవుల మన్ననలను పొందు తున్నారు. 'క్రైస్తవనాడు' పేపర్లు ఈ హౌజ్‌లో లభిస్తాయి.




## 'యంగ్ హెూలీ టీం' అధినేత డా.జాన్ వెస్లీ ప్రసంగంతో.. సంగారెడ్డిలో క్రిస్మస్ సెలబ్రేషన్స్




'యునైటెడ్ క్రిస్టియన్ ఫారం' ఆధ్వర్యంలో సంగారెడ్డి ప్రాంత సేవకుల సహకారంతో ప్రీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ జరిగాయి. రూబెన్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సెలబ్రేషన్‌లో స్థానిక నాయకులు జగ్గారెడ్డిని ఆశీర్వదిస్తూ జాన్ వెస్లీ ప్రార్థించారు.





# ప్రసిద్ధుడు



***(మొదటిపేజీ తరువాయి)*** దేవుడువారిలో 'ప్రసిద్ధుడు'. వారి ద్వారా మిగతా ప్రపంచానికి తన్నుతాను బయలు పరచుకొనుటలో దేవుని ఉద్దేశ్యము గ్రహించాలంటే తప్పక పరిశుద్ధ గ్రంథం చదవాల్సిందే.. ధ్యానించాల్సిందే.

ప్రసిద్ధుడైన దేవుని ఎరిగిన వారందరూ లోకంలో 'ప్రసిదాన్ని వారి దగ్గరకొచ్చిన వారికి ఇవ్వ గలరన్నది మనకు తెలుసు. అంటే జ్ఞానమున్నవారు జ్ఞానాన్ని, ధనమున్న వారు ధనాన్ని తమ యొద్దకొచ్చే వారికి వారి వారి అక్కర చొప్పున వారికున్న అవకాశాన్ని బట్టి ఇవ్వగలరు. అందువల్లే ప్రసిద్ధుడైన దేవుని ఎరుగుతూ ఆయనిష్టప్రకారం చేయువారందరు లోకంలో దిన దినము ప్రసిద్ధులగుచున్నారు. ఇది కంటికి కన్పడే నిత్య సత్యం. అందుక్కారణం అట్టివారందరు 'సత్యము' అయిన దేవుని 'వాక్యము'ను పరిశుద్ధ గ్రంథం ద్వారా ఎరుగుటయేనన్నది నిర్వివాదం. అందు మేముండుట దేవుడు మాకిచ్చిన భాగ్యము.. అందుకు 'దేవునికి స్తోత్రము'.

ఎవరైనా తామెరిగిన దాన్ని ఇతరులకు తెలియజెప్పుటకు సంకోచించరు. అలా చెప్పేవాటిలో మంచి చెడులు మిళితమై ఉండొచ్చు. కాని దేవుని గూర్చి తెలియజెప్పువారెవరైనా కేవలం మంచినే చెబుతారు. అది సమాజానికి మేలుచేస్తుందే గాని కీడుచేయ్యదు. అందువల్ల దేవుని గూర్చి ఎవరు చెప్పినా, ఏం చెప్పినా వినాలి. వినుట తప్పుకాదు. విన్నదెంత వరకు నిజమన్నదే ఆలోచించాలి. అలా ఆలోచనలేక గ్రుడ్డిగా నమ్మేవారే మోసపోతుంటారు. అట్టివారి భక్తి భక్తేకాదు. అది కేవలము మూఢభక్తి. భక్తి మనుష్యులకు మేలుచేస్తుంది. మూఢభక్తి దేని గూర్చి ఆలోచించనివ్వదు. తుదకు పతనానికే దారితీయించొచ్చు కూడా! కాబట్టి ప్రతీవారు తమకున్న భక్తి ఎట్టిదో ఎప్పటికప్పుడే బేరీజు వేసుకుంటుండాలి.

లోకంలో మోసగాళ్లెందరో ప్రసిద్ధులగు చున్నారు గదాయని మీకనిపించవచ్చు. అందుక్కారణం అనేకులకున్న మూఢభక్తే. దాన్ని వారు ఆసరాగ చేసుకొని ఏకంగా దేవుని పేరటే దోపిడీలు చేస్తుంటారు. కోట్లాది రూపాయలు పోగేసుకుంటుంటారు. వీరేదో స్థిరులైనట్లు తమకోసం కోటలను తలదన్నేలా మహలులను నిర్మించుకుంటున్నారు. 'ఘనత పొందిన వాడైనను మనుష్యుడు నిలువజాలడు' అని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. ఇది అనేకులకు తెలిసిందే అయినా కోట్లాది రూపాయలు వెచ్చించి రాజప్రాసాదాలు లాంటి విలాసవంతమైన భవనాలు నిర్మించు కుంటున్నవారు, నిర్మించు కొజూసేవారు మోసగాళ్లుకారా? ఆలోచించాలి! దేవుని గూర్చి చెప్పేవారే అలా ఉంటే..వారు చెప్పేదే దేవునికిష్టమైతే దేవుడు కూడా అట్టి వాడైయుండాలన్న అనుమానం రాకమానదు. దేవుడే అట్టివాడైతే సమస్తసృష్టి ఆయనకే సేవచేయాలి. సృష్టి ఆయనకు సేవచేస్తుందా? లేక మనకు సేవచేస్తుందా? ఆలోచించాలి!

సర్వసృష్టి మనకే సేవ చేస్తూ తరిస్తుందన్నది గమనార్హం. ఇది ఆయన ఆజ్ఞని పరిశుద్ధ గ్రంథం స్పష్టీకరిస్తుంది. తద్వారా మనకవసరమైనవన్నీ సృష్టి ద్వారా పొందుతున్నాం. అందుక్కారణం... మనమందరం ఆయన పిల్లలంగాబట్టి. అందుకే తండ్రియైన దేవునికి పిల్లమైన మనందరిపై అంత ప్రేమ. ఆ ప్రేమను వర్ణింప ఈ మాటలు, రాతలు చాలావన్నది నేనెరుగుదును. దేవునికి మనపై ఉన్న ప్రేమను తెలిపేందుకు కొలమానం లేకపోవుటవల్లే...

**దేవుడు లోకమును 'ఎంతో' ప్రేమించెను.** ★

అని పరిశుద్ధ గ్రంథంలో మనయెడల తనకున్న ప్రేమను అంతింతని చెప్పక 'ఎంతో' అని దేవుడు తెలియజేసారు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు లోకానికి దేవున్ని 'తండ్రిగా' బయలుపరచారు. దేవుడు మనకు 'నాన్న' అన్నది మనము వింటేనే మనసు పులకరించిపోతుంది. నేనెంత గొప్పవాన్నోగదా అని ఎవరికైనా అనిపించకమానదు. అందువల్లే దేవుడు తన బిడ్డలైన మనందరియెడల ఒకే రకమైన ప్రేమను కలిగున్నారని యేసు లోకానికి చెప్పారు.

దేవుని నమ్మిన, నమ్మకున్న వారందరిపైన తన సూర్యుని ఉదయిపజేస్తున్నారని, వర్షాన్ని కురిపింపజేస్తున్నారని యేసుచెప్పిన మాటలు మనుష్యులకు ఎంతో ఆదరణగా కన్పడతాయి. అవును, దేవునికెట్టి పక్షపాతములేదు. రక్త మాంసముగల మనమే మన పిల్లలందర్ని ఒకేలా ప్రేమిస్తాం. మనకున్నదాన్ని సరిసమానంగా పంచుతాం. వారు సన్మార్గులైనా, దుర్మార్గులైనా, మంచివారైనా, చెడ్డ వారైనా. చెడ్డవారైనంత మాత్రాన ప్రేమించమా? వారి బాగుకోసం మరి ఎక్కువగా శ్రమించమా? మనకే మనపిల్లల యెడల ఇంత ప్రేముంటే దేవునికెంత ప్రేముంటుందో ఎవరు చెప్పగలరు? చెప్పుట అసాధ్యం. ఎందుకంటే దేవుడే చెప్పుకోలేక 'ఎంతో' అని వ్రాయించారు గాబట్టి. మనం మన పిల్లల్ని కన్నామనుకుంటున్నామేగాని నిజానికి ఆ పిల్లల్ని మనద్వారా కంటున్నది దేవుడేనని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. ఆ విధాన మనము, మన పిల్లలందరు దేవునిష్టప్రకారం ఈలోకాన్ని జన్మిస్తున్నవారమే. అది ఎరిగినవారే దేవునికిష్టులై ఆయన చిత్తాన్ని ఈ లోకాన జరిగించగలరు. మన అందరి జీవితము ఈలోకములో యాత్ర వంటిదని ఎరగాలి. ప్రయాణికులు తిరిగి తమ ఇండ్లకు చేరినట్లు మనమందరం ఈ లోకయాత్రానంతరం దేవుని చెంతకు చేరాలన్నది దేవుని కోరిక. యాత్రికులు తమ తమ యాత్రలో ఆనందాతిశయాలను అనుభవిస్తారు. తమదగ్గర ఉన్న సొమ్మును యాత్రలో సంతోషంగా ఖర్చుచేస్తారు, కుటుంబస్తులకు అదో తీపిగుర్తుగా మిగులుస్తారు. యాత్రలో చూచిన ఆయా చోట్లలో ఆస్తులు కొనేందుకు ఆసక్తి చూపరు.

ఈ లోకజీవితం ఓ యాత్రని గుర్తించాలి. యాత్రకునిలా ఈ లోకంలో జీవించు వారందరు సుఖసంతోషానందాలను కైవసం చేసుకోగలరు. అనేకులకు మాదిరి చూపగలరు. 'ప్రసిద్ధులు' అవగలరు. 'ప్రసిద్ధుడు' అయిన దేవుని ఎరిగినవారి జీవితాలు ఈలోకంలో అలాగే ఉంటాయి. అందుకు మన ప్రభువైన యేసుక్రీస్తు వారే ఉదాహరణ. ఆయన శిష్యులు నాడు అలాగే జీవించారు. అందువల్లే వారి పేర్లు విశ్వవ్యాప్తంగా పరిశుద్ధ గ్రంథం ద్వారా ప్రతీ దినం చదువబడుతున్నాయి. వారిప్పుడు లేకున్నా వారి పేర్లతోనే సువార్తలుగా, పత్రికలుగా, క్రైస్తవులచే నిత్యం చదువబడుతూ ప్రకటించబడుతున్నాయి. దేవుడు 'ప్రసిద్ధుడు'. యేసుక్రీస్తు 'ప్రసిద్ధుడు'. ఆయన ఇష్టానుసారంగా జీవించిన ఆయన శిష్యులు 'ప్రసిద్ధులు'. మరి మనమో? ఆలోచించాలి!

**ఈలోకపు జీవనోపాధిగలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతనియెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును? చిన్నపిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతుము. ఇందువలన మనము సత్యసంబంధులమని యెరుగుదుము.** ★

దేవుని నిత్యం ఎరగండి. మీరు ఎరుగినదాన్ని ఇతరులకు తెలపండి. అందుకు మీ శక్తి లోపం లేకుండా ప్రయత్నించండి. మీకున్న సమస్తాన్ని సమయానుకూలంగా దేవునిష్టప్రకారంగా మాత్రమే ఖర్చుచేయండి. అపాత్రదానం, అక్రమార్కులకు సహాయం చేయుట మంచిదికాదు. మీరు దేవుని కోసం చేస్తున్నదైనా, ఇచ్చేదైనా సక్రమంగా ఉందా లేదాయని పరీక్షించుకోవాల్సింది కూడా మీరేనన్నది ఎరగండి.

**దేవుడు మన హృదయముకంటె అధికుడై, సమస్తమును ఎరిగియున్నాడు గనుక మన హృదయము ఏ యే విషయములో మనయందు దోషారోపణ చేయునో ఆ యా విషయములలో ఆయన యెదుట మన హృదయములను సమ్మతి పరచుకొందుము.** ★

ప్రసిద్ధుడైన దేవుడు మనకు 'తండ్రని' మరవకండి. ఆయన ఇష్టానుసారంగా ఉన్నవారందరూ ప్రసిద్ధులవకమానరు. ఆయన ఇష్టాన్నంతా పరిశుద్ధ గ్రంథంలో చదవగలం.. చూడగలం. యేసు మాటలలో చేతల్లో వినగలం.. చూడగలం.

**మనము సత్యవంతుడైన వానిని (దేవుని) ఎరగవలెనని దేవుని కుమారుడు(యేసుక్రీస్తు) వచ్చి మనకు వివేకమనుగ్రహించియున్నాడని యెరుగుదుము.** ★

దేవుని కార్యాలు తనబ్రతుకు కాలంలో సంపూర్ణంగా నెరవేర్చిన యేసుక్రీస్తు ఎంతగా 'ప్రసిద్ధుడు' అయ్యారో ఆలోచిస్తే ఆశ్చర్యం కలుగుతుందెవరికైనా. ఎంతగా అంటే 'శకపురుషుడు' అయ్యేంతగా. 'శకపురుషుడని' లోకంలో ఒక్కర్నే పిలువగలం. ఆ ఒక్కరూ యేసే. లోకమంతా 'క్రీస్తుశకం'లోనే నడుచుట సంభ్రమాశ్చర్యం. ఇది దేవుని కార్యం.అందుకు 'దేవునికి స్తోత్రము'.

'ప్రసిద్ధుడు' అయిన దేవుని పనులు ఈ లోకాన ఉండగనే చేయాలి. ప్రసిద్ధులవాలి. అట్టి సిద్ధ మనస్సుంటే.. దేవుని కార్యాలు తప్పక చేయగలం. అందుకు మనకు సహాయకులు ఆ తండ్రీకుమారులే.

## యేసు కు సాదృశ్యం ఇదా?!



**సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది పరిశుద్ధ గ్రంథంలో పట్టున్నవారి మాట. అలా చూపుతూ బోధించు వారికి అది తెలిసేదెన్నడో?**

***ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం - బ్రదర్ వైకెయార్***

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

***<u>పాఠకులకో విన్నపం :</u>*** 'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్బోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.

• christavanaadu@gmail.com • christavanadu@gmail.com • facebook: christavanaadu

• Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 • Br Y L Raviraju : 9985656511
• Br Y Dhana Raju : 9866113513

**<u>ANDHRA PRADESH :</u> CHRISTAVANAADU,**
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.


**<u>TELANGANA :</u> CHRISTAVANAADU** C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.

***<u>ఎందుకు?! :</u>***

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

**సత్యవాక్య పోరాటంలో... 13వ సంవత్సరం.**

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# మహిమెవరికి ఇస్తున్నారు?!



క్రైస్తవుల్లో అనేకులు అతి దీన స్థితిలోనుండి ధనవంతులుగా ఎదిగామని చెప్పుకొనుట వింటుంటాం. కానీ అదే వ్యక్తులు ధనం కల్గిన తర్వాత క్రీస్తుకు మహిమ ఇచ్చుటలో భ్రష్టులైపోతున్నారని లేఖన ప్రేమికులు చెప్తుంటారు. అట్టి వారి జీవితాలు గమనిస్తే ఆ మాటలు యధార్థలన్పించకమానదు. ఏమీ లేని స్థితిలో ఏ పట్టింపులు, ఆచార వ్యవహారాదులు పాటించక కేవలం యేసు భజనే చేస్తారు. ప్రభువు వీరిని నమ్మి తన సేవ బహు ఘనంగా జరుపుతారని 'లోకంలో' అభివృద్ధి పరుస్తారు. అప్పుడు మొదలవుతుంది వీరిలో భ్రష్టత్వం. అప్పటి నుండి లోకస్తుల మాటలే వీరికి శిరోధార్యం. లోకాన్నే అనుసరిస్తారు. వీరి ఇండ్ల నిర్మాణాల్లో 'వాస్తులు'పాటిస్తారు. వీరి వాహనాలకు 'లక్కీ' నెంబర్లు అని భ్రమపడ్తూ 9,7 టోటల్ సంఖ్య వచ్చేలా నెంబర్లను 'అధిక సొమ్ము' వెచ్చించి కొంటుంటారు. ఇవన్నీ లోకాచారాలు, నమ్మకాలు. అవి వారికి సరి అన్పించవచ్చు. ఆ సంగతి మనకు అప్రస్తుతం; కానీ క్రీస్తునంగీకరించిన వారికి అవసరమా? అన్నదే నా ప్రశ్న. ఎందుకంటే ఆయా నమ్మకాలున్న క్రైస్తవేతరులు మీరు వాస్తుప్రకారం కట్టిన ఇంట్లో ఉన్నారు కాబట్టే బాగున్నారు. మరియు లక్కీ నెంబరు గల వాహనం వాడుటవల్లే మీ ప్రయాణాలు సాఫీగా సాగుతున్నాయంటే వీరు ఎలా కాదనగలరు. అప్పుడు మహిమెవరికి చెందుతుంది? ఆలోచించాలి. మహిమ క్రీస్తుకా లేక లోకాచారాలకా? జవాబివ్వగలరా? ఏమీ లేని వారిని 'లోకంలో' ఉన్నత స్థానానికి తీసుకెళ్లిన యేసుని విడచి లోకాన్ని వెంటాడుట ఎంత దౌర్భాగ్యం! యేసుపై అట్టి వారికి అపనమ్మిక ఏర్పడి లోకాన్ని వెంటాడుతున్నారని భావించాలా? వీరిని కడవరకూ యేసుక్రీస్తుప్రభువు కాపాడలేరా? నమ్మిన యేసునే వంచించుట కాదాయిది?! దేవుని ఎవరైనా మోసగించగలరా? లేరు సుమా! అందుకే అట్టి వారికి తదుపరి కాలంలో అనేక కష్టనష్టాలు సంభవించుట చూస్తుంటాం. దానిక్కారణం 'రక్షకుడైన యేసుని' విడచి 'లోకాన్ని' వెంటాడుటయే. క్రైస్తవనాడు పాఠకులు అట్టి వారిని నిలబెట్టి ప్రశ్నించి సరిచేయాలి. అదే మనకు ఆశీర్వాదకారణాల్లో ఒకటి కావాలి. ఒకరిని మెచ్చించువాడను, తగ్గించువాడను నేనే అన్న దేవుని మాట ఎల్లప్పుడు అట్టివారికి గుర్తుచేయాలి. వాక్యాన్ని మాత్రమే ఆచరణలో చూపాలి. అప్పుడే మనవల్ల 'మహిమ' దేవునికే చెందుతుంది. అందుకు 'దేవునికి స్తోత్రము'.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★


**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

| CHRISTAVANAADU | Y.DHANA RAJU |
|---|---|
| Andhra Bank | State Bank of India |
| Current A/C : 13 96 111 00 00 00 52 | S/B A/c No.: 34513409917 |
| IFS Code : ANDB0001396 | IFS Code : SBIN0010602 |
| Adarsha Nagar Branch, Visakhapatnam | Vishalakshi Nagar, Visakhapatnam |

**ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.**

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★

వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★


ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

**'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.**

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



# మారుటే నూతనత్వం

క్రైస్తవుల్లో అనేకులు ఏ పనికైనా 'దేవుని చిత్తం' అని అంటుంటారు. సమస్తం ఆయన స్వాధీనంలోనే ఉన్నాయని, సర్వసృష్టి దేవుని ఆధీనంలోనే ఉందని కూడా ప్రసంగాలు చేస్తుంటారు. గాని వారి జీవితాలు మాత్రం దేవుని చిత్తానికి బహుదూరంగా ఉన్నాయని వారి ప్రవర్తనబట్టే గ్రహించగలం. మాటల్లో ఉన్న దేవుని చిత్తం వారి ప్రవర్తనలో ఎందుకు లేదని ఆలోచిస్తే.... వారు చేస్తున్నదే దేవుని చిత్తం అని అనుకుంటున్నారు.. కాని దేవుని చిత్తం ఏమిటో తెలుసుకోలేక అజ్ఞానంలో నిర్జీవంగా బ్రతికేస్తుంటారు. దేవుడు తన జ్ఞానాన్ని క్రైస్తవులమైన మనకు ఇస్తే కొందరి అజ్ఞానం బట్టి అనేకులు తప్పుడు త్రోవలో వెలుతున్నారు. ఇది వారి జీవితాలకే శ్రేయస్కరం కాదు. ఇలా అనేకులు దేవుని ఉన్నతమైన మార్గం నుండి తొలగిపోయి దేవునిలో వ్యర్థులుగా బ్రతుకుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. తద్వారా నరకానికి పాత్రులవుతున్నారు. అందుకే క్రైస్తవులుగా దేవుని నమ్మి బ్రతుకుతున్నవారు బహు జాగ్రత్తగా ఉండాలి.

**దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.** ★

దేవుని మార్గం ఎరిగి దానిని పరీక్షించి ఆ మార్గంలో నడిచేవారే దేవుని చిత్తాన్ని తెలుసుకున్నవారు. అలాగే మనం చేసే ప్రతి పని కూడా దేవునికి అప్పగిస్తే ఆయనే అన్నివిధాల సఫలం చేస్తారు. ఎందుకంటే ప్రతి విషయం కూడా దేవుని స్వాధీనంలోనే ఉన్నాయనుట నిస్సందేహం. సమస్త సృష్టిని తన స్వాధీనంలో ఉంచుకున్న దేవుడు, మన జీవితాలను కూడా ఆయన స్వాధీనంలోనే ఉంచుకోవాలన్న ఆసక్తి కలిగియున్నారు. అలా మనముంటే మన బ్రతుకులు దేవునిలో పండుట తథ్యం. ఇది అనేక క్రైస్తవుల జీవితాల్లో జరిగిందే. ఉదాహరణగా పరిశుద్ధ గ్రంథంలో యేసుక్రీస్తు, ఆయన శిష్యులు, పౌలు ఇలా అనేకులు తమ జీవితాల్లో దేవుని చిత్తం కడవరకు నెరవేర్చినవారే. అందుకు దేవుడు వారికి అంతులేని ఘనతను ఇచ్చారన్నది మనకు తెలిసిందే. ఇందునుబట్టైనా మన చిత్తాలను ప్రక్కనబెట్టి దేవుని చిత్తం మన జీవితాల్లో నెరవేరిస్తే మన జీవితాలు కూడా ఆశీర్వాదంగా మారుతాయి. అనేకులకు ఆదర్శప్రాయంగా ఉంటాయన్నది నిర్వివాదం. క్రీస్తులో ప్రతి దినం మన జీవితాలు మారుట దేవుని చిత్తం. అదే ఇతరులకు మాదిరిగా అన్పించే, కన్పించే నూతనత్వం.


క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.



పరిశుద్ధ గ్రంథంపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే... దుర్బోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...

# 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# యేసును నమ్మండి - లోకాచారాలను కాదు

**గర్విష్టులనైనను త్రోవ విడిచి అబద్ధములతట్టు తిరుగువారినైనను లక్ష్యపెట్టక యెహోవాను నమ్ముకొనువాడు ధన్యుడు. ★**

**లో**కంలో మనం అనేకమంది గర్విష్టులను చూస్తుంటాం. అలాగే నిజదేవున్నెరిగిన తర్వాత కూడా కొందరు గర్విష్టులుగా మనకు అక్కడక్కడ కన్పడొచ్చు. దానికికారణం వారు దేవుని ప్రేమను ఎరుగకపోవుటయేనని గ్రహించుకోవాలి. ఎందుకంటే వారు దేన్ని బట్టి గర్విస్తుంటారో దాన్ని వారికి దేవుడే తన కృపచొప్పున ఇచ్చారన్నది మరచినవారు. ఆయా ఆధికృతలనుబట్టి గర్విస్తారేగాని వాటిని తమకు దేవుడెందుకు ఇచ్చారో గమనించుకోరు. నాశనానికి ముందు గర్వం నడుస్తుందన్న దేవుని వాక్యం అట్టి వారి యెడల తప్పక నెరవేర్తుంది. తద్వారా తర్వాతి దినాల్లో వారు అన్ని విధాలా లోకంలో నశించుట చూడగలం. లేఖనాలు బయల్పరచు సంగతులను బట్టి తమ జీవితాలను మలచుకొనువారందరు ధన్యులే!

పై వాక్యంలో చెప్పబడిన విధంగా గర్విష్టులు క్రైస్తవుల్లోవున్నా, ఇతరుల్లోనున్నా మనం వారిని లక్ష్యపెట్టక దేవునిలో మనం జీవించగలగాలి. వారి యొద్ద ఏదోఒకటి పొందొచ్చని భావిస్తూ వారి కనుసన్నలలో బ్రతుకుతూ వారినే లక్ష్యపెట్టువారు తమ జీవితాల్లో అన్నీ పోగొట్టుకొనుట ఖాయం. మనకేమి ఉన్నా, లేకున్నా దేవుడున్నాడని తెల్సుకున్నవారే ధన్యులు. అట్టివారు మాత్రమే గర్విష్టులను లెక్కచేయరు. అలాగే క్రైస్తవుల్లో అనేకులు మార్గము విడిచి 'అబద్ధములను' ఆశ్రయిస్తుంటారు. అట్టివారిని లక్ష్యపెట్టకన్నరే! అబద్ధములు అనగా... లోకాచారములు, వాటి మహిమలు, దైవ వ్యతిరేక కార్యములు మొదలగునవి. వాటిని చేస్తూ వాటి వలన ఆశీర్వదింపబడతామని గుడ్డిగా నమ్మేవారు ఈ మధ్య క్రైస్తవుల్లో ఎక్కువగుట కడుశోచనీయం.

క్రైస్తవుల్లో అనేకులు వాస్తులు, రత్నఉంగరాలు, పొదులతో కూడిన ఉంగరాలు, జాతకాలు, సమయాలు పాటిస్తున్నారు. తమ వాహనాలకు, ఇతరములైన వాటికి లక్కీనెంబర్లంటూ వేసుకొనుట కూడా చూస్తుంటాం. ఇవన్నీ దేవునిలో భ్రష్టత్వానికి చిహ్నాలు. అట్టి వాటిని అనుసరించేవారు క్రీస్తుని అనుసరించామని ఇతరులకు ఏలాగు చెప్పగలరన్నదే మిలియన్ డాలర్ ప్రశ్న. అట్టి వారు దేవునిలో భ్రష్టులే. ఇది ఎందరో భక్తిపరులైన క్రైస్తవుల హృదయవేదన! వాక్యానుసారం దేవున్నెరిగిన వారు లోకశలలో పడరు. లోకం వారి పాదాలచెంతకు వస్తుంది. ఎందుకంటే వారు తామెరిగిన దేవుని గూర్చి ఎరుగని ఇతరులకు ప్రకటిస్తుంటారు కాబట్టి. అట్టి వారిని గురించి సువార్త చేయుపాదములెంతో సుందరములైనవని దేవుడే తన గ్రంథంలో వ్రాయించారు. సువార్త చేస్తూ జీవించువారు గర్విష్టులను, త్రోవ విడిచి అబద్ధముల తట్టు తిరుగువారిని ఖాతరు చెయ్యరు. వారెంతసేపూ లక్ష్యపెట్టేది.... దేవుడప్పగించిన పని (సువార్త) అన్న 'గురి'నే! ఆ గురివైపుకే తమ బ్రతుకుకాలమంతా పరుగెడుతుంటారు. నడువరుసుమా! నడిచేవారు గురినెప్పుడు చేరుతారో చెప్పలేం. గురి యొద్దకు పరుగెట్టినవారే దేవునికిష్టులు, వారే వాక్యాన్ని తమ బ్రతుకుల్లో అన్వర్థించుకున్నవారు. అందుకే వారు గర్విష్టులను, త్రోవ విడిచి అబద్ధముల తట్టు తిరుగువారినైనను లక్ష్యపెట్టరు. అందుకు కారణం తాము వాక్యానుసార జీవితాన్ని కలిగియుండుటయే. ప్రియులారా మీరెలా ఉన్నారు? ఓ సారి పరీక్షించుకోండి!!

వాస్తులు పాటించుట, నవరత్న ఉంగరాలు ధరించుట, జ్యోతిష్యాలు, ముహూర్తాలు, పనికిమాలిన దర్శనాలు, వస్తువులకు, వాహనాలకు 7, 9 మొదలగు అంకెలను వాడుతూ వాటిని అదృష్టం తెచ్చేవాటిగా భ్రమించరాదు. వాటిని పాటించే క్రైస్తవులు క్రీస్తును ఇతరులకు ప్రకటించుట అసాధ్యం. ఎందుకనగా ఇతరులలో అనేకులు ఆయా నమ్మకాలు కలిగివున్నవారిగా ఉండుట మనం చూస్తున్నాం. ఆచారాలు పాటించే క్రైస్తవులు క్రీస్తును గూర్చి వారికి చెబితే వారెలా నమ్ముతారు? మీరు ఆయా ఆచారాలు పాటించుట వల్లే ఈ లోకంలో ధనవంతులుగా చలామణి అవుతున్నారే గాని క్రీస్తు వలన కాదు అని వారు వాదిస్తే ఏం చెబుతారు? కాబట్టి ఇకపైనైనా క్రీస్తును ప్రకటించువారుగా మాత్రమే ఉండాలని ఆశిస్తున్నాం. లేఖనాలకు భిన్నంగా ప్రవర్తిస్తూ దైవాగ్రహ తెచ్చుకోకూడదని ఆయా ఆచారాలను పాటిస్తూ క్రైస్తవులు అనిపించుకుంటున్న వారికి తెలియజేస్తున్నా!

మనలో కూడా అట్టి ఆచారాలను పాటించువారు ఉంటారా అన్న అనుమానం పాఠకులలో కొందరికి ఉండొచ్చు. అట్టి వారు ఉన్నారని తెలియజేయుటకు ఆచారాలు పాటించువారి ఫోటోలతో సహా ప్రచురిస్తూ వివరిస్తాం. రాబోవు క్రైస్తవనాడు పేపర్లను మిస్కాకండి!

## ఇద్దరు లేక ముగ్గురు!

నా చిన్నప్పుడు ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలన్నది ఎక్కువగా వినేవారం, సిని మాల్లోనూ, వీధుల్లోనూ దాని తాలూక ప్రకటనలు చూసేవారం. ఇప్పుడేమో సేవకులకు ఇద్దరు లేక ముగ్గురు పెళ్లాలని వింటున్నాం. ఇది కడు దౌర్భాగ్యమంటున్నారు దేవుని వాక్యాన్ని తమ జీవనంలో చూపేవారు


– బ్రదర్ వై.కనకరాజు, హోలీ బైబిలిసిస్ట్.

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



➤ అతి చిన్న షార్క్ డ్వార్ఫ్ లాంటర్న్. దీని పొడవు ఏడు అంగుళాలు. అతి పెద్దది వేల్. దీని పొడవు... యాభై అడుగులు.



➤ గుండె నిమిషానికి 70-80 సార్లు కొట్టు కుంటుంది. ఈ లెక్కన రోజుకు సుమారు లక్షసార్లు లబ్‌డబ్ అంటుంది. మొత్తం మనిషి జీవితకాలంలో అది మూడు వందల కోట్ల సార్లు కొట్టుకుంటుందట!

➤ పిరమిడ్స్ అంటే ఠక్కున గర్తొచ్చేది ఈజిప్ట్. కాని ఈజిప్ట్ కంటే కూడా సూడాన్‌లో ఎక్కువ (223) పిరమిడ్స్ ఉన్నాయి.



➤ మన శరీరంలో చర్మం అత్యంత పల్చగా ఉండే చోటు కనురెప్పలు. అంగుళంలో వెయ్యోవంతు మందం మాత్రమే ఉంటుంది. అత్యంత దళసరి చర్మం(అంగుళంలో ఐదో వంతు) ఉండే చోటు వీపు భాగం.

➤ ఈము పక్షులు వెనక్కి నడవలేవు.

➤ రష్‌మోర్ పర్వతాలపై అమెరికా అధ్యక్షుల ప్రతిమలను చెక్కడానికి పద్నాలుగు సంవత్సరాలు పట్టింది. 9,90,000 డాలర్లు ఖర్చయింది.



➤ ప్రపంచంలో రెండో పెద్ద రాజ్యాంగం అమెరికాలోని లూసియానా రాష్ట్రానిది.

➤ ఆవుల స్వేదగ్రంథులు వాటి ముక్కులో ఉంటాయి.

➤ అక్టోపస్ కనుపాప దీర్ఘచతురస్రాకారంలో ఉంటుంది.


➤ మానవ శరీరంపై ఉండే సూక్ష్మజీవుల బరువు మనిషి బరువులో 0.01 శాతం ఉంటుంది.

➤ వెదురు మొక్కలు రోజుకు 36 అంగుళాల చొప్పున పెరుగుతాయి.

➤ జిరాఫీలకు స్వరతంత్రులు ఉండవు.

➤ ప్రపంచంలో ఎక్కువ మందికి తెలిసిన (పాపులర్) పండు టొమాటో. తర్వాతి స్థానం అరటిపండుది.

➤ ఒక కిలో తేనెను సేకరించడానికి పట్టులోని తేనెటీగలన్నీ కలిసి కనీసం నలభైలక్షల పువ్వుల మీద వాలతాయి. అందుకోసం అవి తిరిగేదూరం భూమి చుట్టు కొలతకు నాలుగు రెట్లు ఉంటుంది.



➤ కాంక్రీట్‌ను మొదటిసారి ఉపయోగించింది రోమన్లు.




# గతేడాది ప్రభువునందు నిద్రించిన... కోట సుబ్బారెడ్డి తొలి జ్ఞాపకార్థ కూడిక!


కోట సుబ్బారెడ్డి

గతేడాది నవంబర్ 9వ, తేదీన ప్రముఖ క్రైస్తవ నాయకులు.. సహకారులైన కోట సుబ్బారెడ్డి ప్రభువునందు నిద్రించిన సంగతి పాఠకులకు విధితమే! ఈ యేడాదీ వారి జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు కూట మిని ఏర్పాటు చేసారు. స్థానిక నాయకులతో బాటు పరిసరప్రాంత సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు. కోట సుబ్బారెడ్డి చేసిన సేవలను గుర్తుచేస్తూ ప్రసంగించారు బిషప్ ఎం.ఎ.పాల్. కోట సుబ్బారెడ్డి కుమారులు సునీల్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కూతుర్లు, కోడళ్లు, మనుమళ్ళు, మనుమరాళ్లు, బంధువులు వారి సేవలను తలంచుకొని కొనాయాడారు. వారు విడిచివెళ్లిన సేవల్ని కొనసాగించాలన్న ఆశాభావాన్ని వ్యక్త పరిచారు.


బిషప్ ఎం.ఎ.పాల్





## మరువజాలని సహకారులు శ్రీ కోట సుబ్బారెడ్డిగారు : బ్రదర్ వైకెయార్

విశాఖ పరిసర ప్రాంత సేవకులకు, విశ్వాసులకు ఎంతో సహకారులుగా ఉండేవారు శ్రీ కోట సుబ్బారెడ్డిగారు. వారి సహకారం మరువజాలనిది. 'క్రైస్తవనాడు' పేపరు విస్తరించాలని ఎంతో ఆసక్తి కనపరచి 2012 వరకు సహకరించి, ప్రోత్సహించారు. ఈ సంధర్భానా వారి సహకారాన్ని మరోసారి గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు చెబుతున్నాం. వారి కుటుంబీకులు వారి సేవలను కొనసాగించాలని మా కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటున్నాం. శ్రీ సుబ్బారెడ్డిగారు 'క్రైస్తవనాడు' కార్యాలయానికి తొలి కంప్యూటర్, కెమెరా ఇచ్చి ప్రోత్సహించిన ఆనాటి రోజులు మేమేనాడూ మరువజాలము.

## చాకిరేవు

-ఎడిటర్

# రహస్య కానుక సాతాను తంత్రం

### కానుకను రహస్యంగా ఇచ్చేవారి కోసం...

ప్రభువునందు ప్రియులకు ఒక మహత్తర వివరణను మరోసారి ఇస్తున్నాం. మీరును చదివి ఇందున్న సంగతులను గ్రహించాలని మేమెంతో కోరుతున్నాం. 'కానుక'ను గూర్చి మనం ఆలోచిస్తూ దేవుని గ్రంథాన్ని పరిశోధిస్తూ ముందుకు సాగుదాం. ప్రార్థనా మందిరాల్లో కానుక ఇస్తున్నపుడు రహస్యంగా ఇచ్చువారు అత్యధిక శాతం కనబడతాడు. ఎందుకలా ఇస్తున్నారని ఆలోచిస్తే ముందుతరం కాపరుల, నాయకుల బోధనలే అందుకు కారణమని సులువుగా గ్రహించ వచ్చును. ఒకనాడు అలాంటి బోధనలు విన్న నేటి తరం వారును అదే వరవడిని పాటిస్తున్నారు. అంతేగాని దేవుని ఉద్దేశాన్ని పరిశుద్ధ గ్రంథంనందు ఎరుగుటకు ప్రయత్నించుటలేదని అన్పిస్తుంది. పరిశుద్ధ గ్రంథాన్ని, అందున్న లేఖనాలను సరిగ్గా చదవక అక్షరదోషాలతో చదువుటవలనే పాత తరం వారు కానుక విషయమై సరిగా అవగాహన చేసుకోలేదని మనం గ్రహించవచ్చును. క్రైస్తవుల్లో అత్యధిక శాతం వారు సంఘంలోపల, వెలుపల ఎవరికైనా కానుకిచ్చునపుడు రహస్యంగా ఇస్తుంటారు. ఎందుకంటే వారికి అలాగునే బోధింపబడింది. బోధను బట్టి పరిశుద్ధ గ్రంథంను పరిశోధించకపోవుట వల్ల సంఘంలో అత్యధిక శాతం ఉన్నత విద్యనభ్యసించిన వారున్ననూ, వారేగాక పరిశుద్ధ గ్రంథంలో పండితులనుకుంటున్నవారు కూడా కానుకలు రహస్యంగా ఇచ్చువారి జాబితాలో చేరిపోతున్నారని మనకు స్పష్టంగా తెలుస్తుంది. విద్యార్హతలు ఉన్న వీరికి పరిశుద్ధ గ్రంథం అర్థంకాలేదందుమా? వారు సరిగ్గా చదవలేదందుమా? లేక తమకు అవగాహనలోకి వచ్చిన సత్యాన్ని సంఘంలో ఘనంగా ప్రకటించు ధైర్యం లేదందుమా? ఆలోచించాలి! పరిశుద్ధ గ్రంథం కానుకను ఎలా ఇవ్వమంటుంది? ఒకసారి లేఖనాలు చదువుదాం. ప్రభువైన యేసుక్రీస్తు పలికిన మాటల్లో 'రెండు కాసులు' ఇచ్చిన బీద విధవరాలు ఘనపర్చబడింది. ఆమె కానుక పెట్టెలో 'రెండు కాసులు' వేయుట ప్రభువు స్పష్టంగా చూచారు. అక్కడున్న వారికి ఆ కానుకను బయల్పరచారు. ఆలాగుననే అక్కడున్న గొప్పవారి కానుకలను గూర్చి కూడా మాట్లాడుతూ వారికున్న సమృద్ధిలో నుండి కొంత ఇవ్వగలిగారని చెప్పారు. యేసుకు మల్లే దేవుడు కూడా తనకు దశమభాగం ఇవ్వమన్నట్లు పాత నిబంధనలో చూస్తాం. అంటే నూటికి పదిశాతం. అనగా నూటికి పదిరూపాయలు. ఇక్కడ కూడా లేఖనం స్పష్టంగా కానుక ఎంత అని బయల్పరుస్తుంది.

**ఇక ఇచ్చిన కానుకలను గూర్చి చూద్దాం....**

సంఘాల్లో కొందరు బోధకులు కానుకలతో మాకేం పనిలేదు. వాటిపైమేం ఆధారపడం అంటూ గొప్పలు పోతుంటారు. అలాంటి వారు తెలుసుకోవాల్సిన సంగతేమంటే కానుకలతో మీకేంపని లేక పోవచ్చు కాని దేవునికి చాలా పని ఉందని తెలుసుకోండి. ఆయన దృష్టి కానుకల పెట్టెపై కూడా ఉంటుందని బీదవిధవరాలు సన్నివేశంతో పరిశుద్ధ గ్రంథం సాక్ష్యమిస్తుంది. క్రైస్తవులు కానుకల విషయంలో బహు జాగ్రత్తగా ఉండాలి. మీరేం చేస్తున్నారో మీ సామర్థ్య మేపాటిదో మీరెంత ధారాళంగా కానుకలేస్తున్నారో చూచే దేవున్నే కలిగి ఉన్నామని ఎల్లపుడు గుర్తుంచుకోండి. లేఖనాలను బట్టి మన క్రియలుండాలే గాని మనిష్టమొచ్చినట్లుండరాదు సుమా! మొదట్నుండి మేమలాగే చేస్తున్నాం, మేమంతే అనరాదు. మేము మారలేము అని అసలనరాదు. ఇంతకూ రహస్యంగా ఇచ్చేది ఏంటి? పరిశుద్ధ గ్రంథం ఏమంటోంది? రహస్యంగా ఇచ్చేది 'ధర్మము'. బిక్షగాళ్లకు మనం వేసేది ధర్మం. ప్రభువైన యేసుక్రీస్తు రహస్యంగా ఇవ్వమన్నది 'ధర్మము' కానుక కాదు సుమా! గ్రహించండి. లేఖనాన్ని చూడండి...

**నీవైతే ధర్మము చేయునపుడు 'నీ ధర్మము రహస్యముగా నుండు నిమిత్తము' నీ కుడి చెయ్యి చేయునది నీ యెడమచేతికి తెలియక యుండవలెను ★**

ప్రియులారా! కానుక- ధర్మములను గూర్చి కొంత మట్టుకు తెలుసుకున్నారని నమ్ముతున్నాం. పరిశుద్ధ గ్రంథాన్ని మరింత తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. తగువివరణ పొందండి. లేఖనాలయందేమి ఉన్నదో గ్రహించి పాటించండి. అలా కానియెడల దేవుని తీర్పులో దోషులుగా మీరు పరిగణింపబడవచ్చు.

లేఖనాలను గౌరవిస్తూ కానుకలను ఇకపై రహస్యంగా వేయరని, ఇవ్వరని నమ్ముతున్నాం. ఎందుకంటే రహస్యంగా ఇచ్చేది ధర్మము. దేవునికి ధర్మము చేసేంతటిస్థితి మానవులమైన మన కుంటుందా...?! ఇంత తెలిసినా ఇంకా మేమలాగే చేస్తాం అని మీరంటే దేవునికి ధర్మము చేసే స్థితికి మీరెదిగిపోయారని మా బోటివాళ్ళందరూ అనుకుంటారు. పరిశుద్ధ గ్రంథంనందు ఎందరికో తెలియని వివరణలు ఇప్పటికెన్నో క్రైస్తవనాడులో వచ్చాయి. ఇక ముందూ వస్తాయి. క్రైస్తవనాడు కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి.. బలపరచి పేపరును విస్తరింపజేయండి. అదే మీరు మాకిచ్చిన మహత్తర కానుక.

# తెగింపు

నికిటా కృశ్చేవ్ ఒకసారి సుప్రీమ్ సోవియట్ సమావేశంలో మాట్లాడుతూ స్టాలిన్ గురించి కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేసాడు. సభలో ఉన్న ఒక వ్యక్తి ఒక చీటిలో "స్టాలిన్ అటువంటి అరాచకములు చేస్తున్నప్పుడు మీరెందుకు మౌనంగా ఉన్నారు? మీరెందుకు ఎదిరించలేదు?" అని వ్రాసి పంపించాడు. కృశ్చేవ్ గట్టిగా "ఈ చీటి పంపినదెవరు?" అని అరిచాడు. ఎవరూ మాట్లాడలేదు.



డా.పి.బి.మనోహర్
తెనాలి

కృశ్చేవ్ "ఒక్క నిమిషము సమయము ఇస్తున్నాను. లేచి నిలబడండి" అని మరలా అరిచాడు. సభ అంతా నిశ్శబ్ధముగా ఉన్నది. గడియారము కొట్టుకొనే ధ్వని తప్ప అక్కడ మరొక శబ్దమే లేదు. అప్పుడు కృశ్చేవ్ "సర్లే అప్పుడు నేను ఏమి చేస్తున్నానో చెప్తాను. ఈ చీటీ వ్రాసిన వ్యక్తి ఇప్పుడు ఏమి చేస్తున్నాడో అప్పుడు నేను అదే చేసాను. మాట్లాడుటకు భయపడ్డాను" అన్నాడు.

ఉజ్జియా 16 సంవత్సరముల వయస్సుగలవాడై రాజ్యమునకు వచ్చాడు అతడు స్థిరపడిన తరువాత గర్వించి యాజకులు మాత్రమే చేయవలసిన పనిని చేయుటకు పూనుకొన్నాడు. ధూప పీఠము మీద ధూపము వేయుటకై యెహోవా మందిరములోనికి ప్రవేశించాడు. అప్పుడు యాజకుడు అయిన అజర్యా అతనితో ఉన్న ధైర్యవంతులైన 80మంది యాజకులు రాజును ఎదిరించి "ఉజ్జియా, యెహోవాకు ధూపము వేయుట ధూపము వేయుటకై ప్రతిష్ఠింపబడిన అహరోను సంతతివారైన యాజకుల పనియే గాని నీ పని కాదు; పరిశుద్ధ స్థలములో నుండి బయటకి పొమ్ము, నీవు ద్రోహము చేసియున్నావు, దేవుడైన యెహోవా సన్నిధిని ఇది నీకు ఘనత కలుగజేయదు" అని చెప్పిరి.

అయినను ఉజ్జియా వారి మాట వినకుండా ధూపము వేయుటకు ధూపార్తిని పట్టుకొనగా అతని నొసట కుష్ఠ రోగము పుట్టెను. యాజకుడు అయిన అజర్యా వలె సత్యమును ప్రకటించుటకు మనము భయపడరాదు.

కొసమెరుపు : మస్సాచుసెట్స్ రాష్ట్రమునకు గవర్నర్ అయిన క్రిస్టియన్ హెర్టర్ ఒకరోజు చర్చిలో జరుగుతున్న ఫంక్షన్‌కు వచ్చాడు. ఆరోజు హెర్టర్ బాగా ఆకలిగొని ఉన్నాడు. చికెన్ ముక్కలను పంచిపెట్టుచున్న స్త్రీ అతని ప్లేటులో ఒక ముక్కను వేసింది. హెర్టర్ ఆమెతో "అమ్మా నేను బాగా ఆకలిగొని ఉన్నాను. మరియొక ముక్క వెయ్యగలరా?" అని అడిగాడు. అందుకు ఆ స్త్రీ "సారీ సార్! మనిషికి ఒకే ముక్క" అన్నది. హెర్టర్ ఆమెతో "నేనెవరో తెలుసా? ఈ రాష్ట్రమునకు గవర్నర్‌ను" అన్నాడు. అందుకు ఆ స్త్రీ 'నేనెవరో తెలుసా? చికెన్ ముక్కలు పంచిపెట్టుటకు నియమించబడిన స్త్రీని. మనిషికి ఒక ముక్కే వేస్తాను" అన్నది.

# 'తిత్లీ' తుఫాన్ బాధితులకు 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' వ్యవస్థాపకులు బిషప్ ఎం.మోహనరావు దంపతుల సహకారం






శ్రీకాకుళం జిల్లా : పలాస ప్రాంతంలో 'తిత్లీ' తుఫాను తాకిడికి గురైన ప్రజలకు సహకారం మందించేందుకు బిషప్ ఎం.మోహనరావు దంపతులు సంఘమంతటితో తరలివెళ్లారు. తగురీతిన అందరికీ సహాయమందించారు. విపత్కర పరిస్థితుల్లోనున్న వారికి సహకరించేందుకు ముందుంటారన్న సాక్ష్యాన్ని పొందారా దంపతులు. అవకాశమున్న వారందరూ తమవంతుగా తుఫాను బాధితుల్ని ఆదుకోవాలని ఈ సంగతులు విన్న పలువురు క్రైస్తవులు కోరుతున్నారు.



# పరిశుద్ధాత్మ అంటే పావురమా?!



పరిశుద్ధాత్ముని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? పరిశుద్ధ గ్రంథంలో - "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం.

*ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం - బ్రదర్ వైకెయార్*

# అవునా? కాదా?

తండ్రియైన దేవునిని, ప్రభువైన యేసుక్రీస్తుని ప్రతి దినం పరిశుద్ధ గ్రంథం ప్రకారం ఎరుగుతూ కలిగి ఉన్న వారు తామెరిగింది, అది తెలియని ఇతరులకు తెలిపే క్రైస్తవులు... పరలోకం గురించే మాట్లాడతారు. తద్వారా ఈ లోక మహిమాశీర్వాదాలు వారి పాదాల చెంతకు చేరుతాయి. అలా చేయని వారు క్రైస్తవులనిపించు కొంటున్న వారే! వీరెంత సేపూ 'నరలోకం' గురించే మాట్లాడతారు. తద్వారా ఈ లోకరాజ్యాలు, వాటి మహిమ వీరిని పరిపాలిస్తాయి. వాటికి బానిసలై కుటుంబం తలో ప్రాంతానికి విడిపోవుటకు వీరే కారకులవుతారు. చివరకు వృద్ధాప్యంలో డబ్బున్నా... ఒంటరిగా ఏ దిక్కూలేని, ఏ సంతోషంలేని దుర్భర జీవితాలను గడుపుతుంటారు. బిడ్డలు, కోడళ్లు, అల్లులు, మనుమలు, మనుమరాండ్రు వీరికి ఎండమావుల్లాంటి వారే. అంతకు మించిన 'నరకం' వీరు చూసేది చావు తర్వాతే. కుటుంబం దేవునిలో (వాక్యంలో) పెరగనప్పుడు ఎవరికైనా ఇట్టి జీవితం 'ఉచితంగా' సంక్రమిస్తుంది. దేవుడు ప్రేమాస్వరూపి. మీ జీవితం ఇలా ఉంటే వెంటనే దేవుని క్షమాపణ వేడండి. ఆయన సేవలో భాగస్తులవండి. అనేక మంది అక్కరగల సేవకులకు సహకరించండి. దేవుని ఆశీర్వాదమంటే ఎలా ఉంటుందో మీకు అప్పుడు తెలుస్తుంది.

# సాక్ష్యం - 'మోసం'.. బ్రతుకు - 'హేయం' !

ఇదేనా క్రైస్తవజీవితమంటే?! క్రీస్తు ఇలానే బ్రతకమన్నారా? ఎన్నటెన్నటికీ కాదు. క్రీస్తు బ్రతకమన్నది మనల్ని క్రైస్తవులుగా. అనగా క్రీస్తులుగా. అవును, మనలో ప్రతివారూ లోకానికి ఒక క్రీస్తుగా కన్పడాలి. అదే క్రైస్తవ్యమంటే. పరిశుద్ధ గ్రంథం ద్వారా దేవుడు మనకిచ్చిన ఆజ్ఞది.

'ప్రేమ'గలిగి 'సత్యము' (వాక్యము) చెప్పుచు 'క్రీస్తువలె' **ఉండుటకు, 'మనమన్ని విషయములలో'** ఎదుగుదము.★ దాన్నెన్నడూ మరువరాదు. ఆచరణలో దినదినం చూపేందుకు ప్రయత్నించాలి. ఆ ఆచరణే యేసుక్రీస్తుకు సాదృశ్యంగా మనల్ని లోకానికి చూపుతుంది.

అవునా? కాదా?


## Raj 'n' Raj's Charitable Trust

Regd. No. : 297/2016

## రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ రి.నెం.: 297/2016



మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే..

- బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

*Website :* rajnrajscharitabletrust.weebly.com

*Email :* rajnrajscharitabletrust@gmail.com

## 18. నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదను

- ఆదికాం.17:2

దేవుడు అబ్రాహాముకు ఇచ్చిన వాగ్దానమిది. అందరికీ అభివృద్ధి చెందాలనే ఆశ ఉంటుంది. ముఖ్యంగా వృత్తుల్లో ఉండేవారు వారి ఆర్డర్స్ ఎక్కువ కావాలని ఆశిస్తారు. కొందరు మా వృత్తి ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది? మేము 10 సంవత్సరముల క్రితము ఏ విధముగా ఉన్నామో, ఇప్పుడు అలాగే ఉన్నాము. 20 సంవత్సరముల క్రితము ఏ పెంకుటింట్లో ఉన్నామో, ఇప్పుడూ అదే పెంకుటిల్లు..., అదే కట్టె మంచము..., అదే ఇనుప పెట్టె... అని అంటుంటారు. కాని నీవు అలా కాదు. "నేను నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదను" అనే వాగ్దానము నీకు ఉంది. నీ స్థితిగతులు మారాలంటే, నీ ఉద్యోగములో ప్రమోషన్ రావాలంటే, నీవు పైకి రావాలంటే ఈ వాగ్దానము ఎత్తిపట్టి ప్రార్థించాలి. దేవుడు అబ్రాహాముకు ఈ వాగ్దానమిస్తూ ఒక షరతు పెట్టాడు.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైదరాబాద్)

- "అబ్రాము తొంబదితొమ్మిది యేండ్లవాడైనప్పుడు యెహోవా అతనికి ప్రత్యక్షమై - నేను సర్వశక్తిగల దేవుడను; నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవై యుండుము. నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను." - ఆదికాం.17:1,2

మొదట నీవు దేవుని సన్నిధిలో నడవాలి. రెండవదిగా నిందారహితంగా ఉండాలి. ఆయన సన్నిధిలో సంపూర్ణమైన సంతోషం, నిత్యమైన సుఖం ఉన్నాయి. నీవు ఆయన సన్నిధికి రావాలి మోకరించి ప్రార్థించాలి. ఆయనతో సహవాసం కలిగి నిందారహితంగా ఉండాలి. ఏ మచ్చ, ముడత, కళంకము, డాగు లేని జీవితం జీవించాలి. శుభ్రమైన సీసము గ్లాస్‌లో మంచి నీళ్ళు పోస్తే ఆ నీరు ఎంతో స్వచ్ఛంగా కనబడుతుంది. నేను నా జీవితం అలా స్ఫటికమువలె ఉండాలని కోరుకుంటాను. మనలో ఏ గందరగోళం, గలిబిలి ఉండవద్దు. నాకు స్వచ్ఛమైన జీవితము దయచేయుమని ప్రార్థించాలి. ఇతరులు వ్రేలు పెట్టి చూపేటట్లు నాలో ఏ కపటము, వేషధారణ ఉండొద్దని దేవుని కోరాలి. అప్పుడు నీకు ఈ వాగ్దానఫలం లభిస్తుంది.

ఒంటరియైన నేను ఎలా అభివృద్ధి పొందుతాను? ఏకాకిగా మిగిలిపోయాను. నాకు ఎవరూ లేరు అని నీవు అనుకుంటున్నావా? నేను ఇలా చాలాసార్లు అనుకున్నాను. అప్పుడు నాకు "వారిలో ఒంటరియైన వానిని పదివంతులుగా చేస్తాను; ఎన్నికలేని వారిని బలమైన జనముగా చేస్తాను." (యెషయా 60:22) అనే వాగ్దానము వచ్చింది. ఆలాగుననే దేవుడు నన్ను గొప్పజనముగా చేశాడు. అంతేగాక నేను ప్రతి ఉదయం లేవగానే ఆకాశంతట్టు చూస్తాను. నా దేవుడు ఎంత గొప్ప దేవుడు అని ఆనందిస్తాను. అలా ఎంత సమయం ఆకాశంతట్టు చూసినా నాకు తనివి తీరదు. కన్నులు పెద్దవి చేసి తూర్పు - పడమర, ఉత్తర - దక్షిణ దిక్కులకు చూస్తుంటాను. ఆకాశమండలములకంటే మిక్కిలి హెచ్చయినవాడు నా యందు ఉన్నాడు. నన్ను అత్యధికముగా ఆశీర్వదిస్తాడు. ఆకాశ నక్షత్రములకంటే విస్తారమైన జనములను ఆయన నాకు ఇస్తాడు. ఆయనను ఆరాధించుటకు ఆకాశమంత స్థలాన్ని ఇస్తాడని విశ్వసిస్తాను. ఒకవేళ నీవు నివసించుటకు ఒకే గది కలిగియున్నావేమో, ఇరుకులోనుండి మొఱ్ఱపెట్టు దేవుడు విశాల స్థలములో నీకు ఉత్తరము ఇస్తాడు.

మనవలె అబ్రాహాముకూడా నేను ఒంటరివాడను, నాకు సంతానము లేదు, నా పరివారములోని దాసుడే నాకు వారసుడు అవుతాడు అని అనుకున్నాడు. అప్పుడు దేవుడు అతన్ని ఆకాశమువైపు చూపిస్తూ నీ సంతానాన్ని ఆకాశ నక్షత్రములవలె చేస్తా నంటున్నాడు.

"ఆయన వెలుపలికి అతని తీసికొని వచ్చి - నీవు ఆకాశమువైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని చెప్పి - నీ సంతానము ఆలాగవునని చెప్పెను." - ఆదికాం. 15:5

దేవుడు రాత్రివేళ ఆకాశంతట్టు, ఉదయం ఇసుకతట్టు చూపిస్తూ... నీ సంతానము అలా అవుతుందని చెప్పాడు. ఆకాశ నక్షత్రములను, ఇసుక రేణువులను లెక్కించుట మనతరము కాదు. దేవుని తన వాగ్దానము ప్రకారం అబ్రాహాము సంతానాన్ని ఇసుక రేణువులవలె చేసాడు.

దేవుడు అబ్రాహాము సంతానమైన ఇస్సాకును కూడా క్రమక్రమంగా ఆశీర్వదించాడు. "ఇస్సాకు ఆ దేశమందున్నవాడై విత్తనము వేసి ఆ సంవత్సరము నూరంతలు ఫలము పొందెను. యెహోవా అతనిని ఆశీర్వదించెను. గనుక ఆ మనుష్యుడు గొప్పవాడాయెను. అతడు మిక్కిలి గొప్పవాడగువరకు క్రమక్రమముగా అభివృద్ధిపొందుచు వచ్చెను. అతనికి గొఱ్ఱెల ఆస్తియు గొడ్ల ఆస్తియు దాసులు గొప్ప సమూహమును కలిగినందున ఫిలిష్తీయులు అభివృద్ధిని కనుగొన్నారు గనుక అలా చేస్తుంటారు. కావున నీవు బాధపడే అవసరము లేదు. నీ అభివృద్ధినిబట్టి నీవు దేవుని స్తుతించబద్ధుడవైయున్నావని జ్ఞాపకం చేసికొని స్తుతిస్తే చాలు.

నిన్ను అత్యధికంగా ఆశీర్వదిస్తాననేది దేవుని వాగ్దానము. తప్పకుండా దేవుడు మనల్ని అభివృద్ధి చేస్తాడు. కాని కొందరికి ఎప్పుడు అభివృద్ధి చెందుతామని అస్తమానం అదే ధ్యాస ఉంటుంది. ఎక్కడ ఫ్లాట్ ఉంది? ఎక్కడ ఫ్లాట్ దొరుకుతుంది? ఎక్కడ చిట్టీవేయాలి? ఎవరి దగ్గర చిట్టీవేయాలి? అని అడుగుతుంటారు. వారికి ఎప్పుడూ అదే ఉబలాట, ఆత్రుత. నీవు మౌనివై దేవుని నామములు, వాగ్దానములు ధ్యానిస్తే ఆశీర్వాదాలు నీ పాదముల దగ్గర వచ్చి పడతాయి. నేను నీయొద్దకు విచ్చి నిన్ను ఆశీర్వదిస్తాను అని దేవుడు చెప్పాడు. ఇవనీన వదలి ఎప్పుడూ కలవరంతో ఉంటే నీకు ఇటు దైవాశీర్వాదం, అటు నీవు ఆశించినది దొరకదు. దేవుడు ఆశీర్వదిస్తాడంటే నిశ్చయంగా ఆశీర్వదిస్తాడు. నా జీవితములో చూస్తే దేవుడు నా ప్రార్థనలకు అద్భుతముగా జవాబిచ్చాడు తన వాగ్దానములను నాలో నెరవేర్చాడు అంచెలంచెలుగా నన్ను దీవిస్తున్నాడు. అలాగే నిన్ను అభివృద్ధి చేస్తాడు. నీవు బాధపడే అవసరము లేదు. నీవు కేవలము ఆయన సన్నిధిలో నడుస్తూ నిందారహితంగా ఉండు. నిశ్చయముగా ఆయన నిన్ను అభివృద్ధి చేస్తాడు.

## 19. నా నామమును ఉచ్చరించుటవలన నేను వారిని ఆశీర్వదించెదను

- సంఖ్యాకాం.6:26

తన నామమును నీవు ఉచ్చరించుటద్వారా దేవుడు నిన్ను ఆశీర్వదిస్తాడు. నేను "దేవుని వెయ్యి నామములు" సంఘములో బోధించి పుస్తకముగా రూపొందించాను. వెయ్యి నామములను నీవు ఉచ్చరించగలిగితే వెయ్యి వాగ్దానములు నీవైపోతాయి. నీవు వాటిని శ్రద్ధగా ధ్యానించుటవలన కేవలం వెయ్యేకాదు పరిశుద్ధ గ్రంథములోని ప్రతి వాగ్దానము, ప్రతి ఆశీర్వాదమును స్వతంత్రించుకుంటావు. తన నామాన్ని నీ నోటితో ఉచ్చరించుటవలన యెహోవా నిన్ను ఆశీర్వదిస్తాడు. ఒక రోజున నేను ఒక గంట సమయం దైవజనుడైన మా నాన్నగారి గదిలో గడపాలని, ప్రార్థించాలను వెళ్లాను. నేను అక్కడ కూర్చున్నప్పుడు 'నీ ప్రార్థనలన్నియు నేను సఫలము చేస్తాను. నీవు నా నామమును ఉచ్చరించు' అని మెల్లని స్వరం వినబడింది. నేను గంటసేపు దేవుని నామములను ధ్యానపూర్వకంగా ఉచ్చరించాలి. ప్రార్థించేటప్పుడు దేవుని నామాలు స్మరణకు తెచ్చుకోవాలి.

"మీరు ఇశ్రాయేలీయులను ఈలాగు దీవింపవలెను. యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడునుగాక; యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి నిన్ను కరుణించునుగాక; యెహోవా నీమీద తన సన్నిధికాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగజేయును గాక అట్లు వారు ఇశ్రాయేలీయులమీద నా నామమును ఉచ్చరించుటవలన నేను వారిని ఆశీర్వదించెదను." - సంఖ్యాకాం. 6:23-26

ఇది దేవుడు మోషేకు ఇచ్చిన వాగ్దానము. మోషే సర్వశక్తిగలదేవా! సర్వోన్నతుడా! ఉన్నవాడా! అనువాడా! అని ఆయన నామాలు ఉచ్చరించాడేమో గాని మనము ఆయనకంటే ధన్యులము. మనకు "దేవుని వెయ్యి నామములు" ఉన్నాయి. మనము వెయ్యి నామములతో దేవుని స్తుతించే భాగ్యమును కలిగి యున్నాము. కావున అందరూ ఈ పుస్తకమును వెంట ఉంచుకొని ధ్యానించవలెనని, ఉచ్చరించి ఆశీర్వాదములు పొందవలెనని తెలియజేయుచున్నాను. కేవలము తన నామమును ఉచ్చరించుట ద్వారా దేవుడు నిన్ను ఆశీర్వదిస్తాడు. ఆయన మాట నిశ్చయము.

పరిశుద్ధ గ్రంథములో చూస్తే, దూతలు "పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" అను నామమును ఉచ్చరిస్తూ దేవుని స్తుతిస్తున్నారు. హాగరు 'చూచుచున్న దేవుడు' అను నామముతో ఆయన సహాయమును జ్ఞాపకము చేసికొంది. మరియు రాజైన దావీదు భక్తుడు నాకోట, నాకొండ, నా ఆశ్రయ దుర్గము, నా ఉన్నత శైలము, నా కేడెము, నా దాగుచోటు అనే అనేక నామములతో ఆయనను కొనియాడాడు. అలా నీవు దేవుని నామమును ఉచ్చరించుట ద్వారా బహుగా ఆశీర్వదింపబడతావు.

"యెహోవా నామము బలమైన దుర్గము. నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును." - సామెతలు 18:10

ఆయన నామము బలమైన దుర్గము. నీ ఆపదల్లో, శ్రమల్లో, కష్టాల్లో, భయములో ఆయన నామమును ఆశ్రయిస్తే నీవు సురక్షితముగా ఉంటావు.

సాక్ష్యము : మా సంఘములో అన్య కుటుంబములోనుండి రక్షింపబడిన ఒక బిడ్డకు డెలివరీ సమయంలో తీవ్రమైన సమస్య ఎదురైంది. ఉమ్మనీరు (ప్లెసెంటా) తక్కువగా ఉండి లోపల బిడ్డ కదలికలు ఆగిపోయినవి. చివరికి బిడ్డ లోపల విసర్జన చేసిందని, చనిపోయిందని సంతకము తీసుకున్నారట. అప్పుడు ఆమె భర్త నాకు ఫోన్ చేసి విషయం చెప్పి రోదించాడు. నేను ఆ రాత్రి సమయంలో రెండు గంటలు మోకాళ్ళ మీదుండి 'దేవుని వెయ్యి నామములు' ఉచ్చరించి స్తుతించాను. అప్పుడు దేవుడు గొప్ప అపాయం నుండి వారిని తప్పించాడు. డెలివరి అయ్యిందని, తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని ఫోన్ చేసి తెలిపారు. దేవునికి స్తోత్రం!

సాక్ష్యము : నళిని అనే సహోదరి కుమార్తె కాలిలో బ్లడ్‌క్లాట్ అయి ఎంతగానో బాధపడింది. ఆ పాప జీవితము మందులు వాడాల్సిందే అని డాక్టర్స్ చెప్పారట. అప్పుడు వారు ఆ పాపను మందిరమునకు తీసుకొని వచ్చారు. నేను 'స్వస్థపరచు యెహోవా' అనే నామముతో ప్రార్థించినప్పుడు దేవుడు ఆ పాపము గొప్ప స్వస్థతను ఇచ్చాడు. ఆమె ఇప్పుడు ఏ మందులు వాడడం లేదట. దేవునికి స్తోత్రం!

మరియు వివాహము కానివారు "ఏకాంగులను సంసారులుగా చేయువాడు' అను నామమును, సంతానము లేనివారు 'గర్భము తెరచువాడు' అను నామమును దీర్ఘకాలిక వ్యాధులు, ఇన్ఫెక్షన్లతో బాధపడువారు 'దహించు అగ్ని' అనే నామమును ఉచ్చరించి, వ్రాసి, దానిపై చేతులుంచి ప్రార్థించి వారి సమస్యల నుండి విడుదల పొంది ఆశీర్వదింపబడినవారు మా సంఘములో లెక్కకుమించి ఉన్నారు. అలాంటి అనేక సాక్ష్యాలను మేము "యు.పి.ఎఫ్.లో దేవుడు చేసిన అద్భుత కార్యములు" అను పుస్తకములో పొందుపరచాము. కావున మీరు దేవుని నామములను ఉచ్చరించి ఆయన మహిమ, ప్రభావములను అనుభవించి ఆశీర్వదింపబడాలని, సాక్ష్యులుగా ఉండాలని, ఈ వాగ్దానఫలం పొందాలని ఆకాంక్షిస్తున్నాను.

DOWNLOAD FREE ! 'CHRISTAVANAADU'
App @ GOOGLE PlayStore
Email : christavanaadu@gmail.com

# సత్యమేంటో తెలిపేందుకు... 'క్రైస్తవనాడు' వెరవదు!

**❑ అజ్ఞానులను చూచి 'క్రైస్తవనాడు' వెరువదు ❑ దైవజ్ఞానులను, లోకజ్ఞానులను గౌరవిస్తుంది ❑ అనవసరంగా ఎవరిపై నింద వేయదు.. నేరం మోపదు. ❑ దేవుని గూర్చి 'సత్యమే' చెబుతుంది. లోకాన్ని గూర్చి 'నిజమే' చెబుతుందన్న పాఠకుల నమ్మకాన్ని ఎన్నడూ పోగొట్టుకోదు.**

దేవుని వాక్యమే సత్యము అన్న బైబిలే నీ (దేవుని) వాక్య సారాంశమే సత్యము అన్నది. వాక్యపు విశ్లేషణ చేసేందుకు లోకజ్ఞానమే చాలదు. దైవాత్మ తోడుండాలి. అనుభవజ్ఞానము కలిగుండాలి. అందుకు తగ్గ జీవితమూ ఉండాలి. లేకుంటే ఆ వాక్యము విన్న వారిలో ఫలించదు. చెట్టు తానో పేరున మనచే పిలవబడుచూ అందుకు తగ్గ ఫలాలనిస్తుంది. అందు విత్తనాలెన్నో ఉండి, అవీ అందుకు సంబంధించిన చెట్లుగా పెరిగి పెద్దవై అదేరీతిన ఫలిస్తాయి. లోకంలో ఓ చెట్టే అలా ఉంటే పరలోకవారసులమని చెప్పుకొనే మనమెలా ఉండాలి? ఆలోచించాలి! అందువల్ల మనం వాక్యసారాంశాన్ని బ్రతుకున చూపగలిగితే మనచే చెప్పబడిన ప్రతి దైవవాక్య వివరణా ఫలిస్తుంది. అనేకులను మారుస్తుంది. మరనేకులను ఆలోచింపజేస్తుంది. దేవుడు మన నుంచి కోరేదదే సుమా!

'క్రైస్తవనాడు' సత్యమేంటో తెలిపేందుకు వెరవదు. అలాగే పెద్ద పెద్ద బోధకులని పిలవబడేవారు చెప్పింది అసత్యమని ఎరిగితే ఖండించుటకు వెనుదీయదు. సత్యమేంటో పాఠకులకు నిర్ద్వంద్వంగా తెలుపుతుంది. అందు తన మన తేడాలుండవు. అసత్యముతో పబ్బంగడుపుతు లోకాన్ని దాని ఆశల్ని సంపాదిస్తూ నెరవేర్చుకొంటున్న వారిని తన రచనలతో నిలబెట్టి ప్రశ్నిస్తుంది. సరిచేసుకోమని చెబుతుంది. అందుక్కారణం.... దేవుని వాక్యము అసత్యముగా ప్రజలకు చేరితే, అది నమ్మిన అనేకులు నరకానికి చేరుతారన్న బైబిలు సారాంశమే మాచే అలా చేయిస్తుంది. **సరిచేసుకొనుటే క్రైస్తవలక్షణం.** అలా సరిచేసుకున్న వారెందరోగలరు. వారిని బట్టి దేవునికి స్తోత్రములు చెబుతున్నాం. వారికి అభినందనలూ తెలుపుతున్నాం. అంతేగాని వారి పంచనజేరి నరలోకంలో అదీ ఇదీ సంపాదించేద్దామన్న లోకాశలు మాకులేవు. తద్వారా మా పబ్బం గడుపుకోవాలన్న 'దురాశ' అంతకంటే లేదు. మాకున్నదల్లా దేవుని సత్యమును ఉన్నదున్నట్లు వివరించుటే. అంతకుముందే అందుకనుగుణంగా మా బ్రతుకులను క్రీస్తులో మలచుకొనుటకు ప్రయత్నించుట. ఇలా అందరూ చేయాలన్నది వాక్యాన్నెరిగినవారి హితవు. అలా చేసేవారందరికి నిరంతరం దేవుడు సహాయం లభిస్తుందన్నది నిర్వివాదం. అట్టి దేవున్నే మనం కలిగున్నాం. వాక్య సారాంశాన్ని ఉన్నదున్నట్లు తెలుపుతూ 'క్రైస్తవనాడు' చేస్తున్న పోరాటానికి తొలినాళ్లనుంచీ తమ ఆశీర్వాదాలతో తగిన విధంగా బలపరుస్తూ సహకరిస్తున్న మన తండ్రియైన దేవునికి, ఆయన ప్రియకుమారుడు మన రక్షకుడైన యేసుక్రీస్తుకు స్తోత్రము చెల్లిస్తున్నాం. మీ ప్రార్థనా సహకారాలూ దానికి తోడై మమ్మల్ని ప్రోత్సహిస్తున్నాయి. 'క్రైస్తవనాడు'కు తద్వారా మాకు, పాఠకులైన మీకు అట్టి ఆశీర్వాదాలు పొందుటకు కారణభూతుడు మన ప్రభువైన యేసుక్రీస్తు వారే. అందుకు 'దేవునికి స్తోత్రము' **–బ్రదర్ వైకెయార్.**

# పైకి స్వస్థతావరం గల భక్తులు?!

**లో**పల వారికి, వారి కుటుంబస్థులకే రోగాలు! ఇంతకూ స్వస్థతలెవరికి? వారికున్న వరాలు(?) వారికి వారి కుటుంబస్థులకు పనిచేయనప్పుడు వారికి స్వస్థతావరం ఉన్నట్లా? ఇది విశ్వాసులను మోసగించుట కాదా? కొందరి పేర్లతో సహా శీర్షికలు లేఖనానుసారంగా వస్తాయి. పాఠకులు చదివి దేవునిలో అనగా వాక్యంలో బలపడాలి. స్వస్థతనొంది దేవుని కోసం ఘన కార్యాలు చేసి మహిమ పర్చబడాలి.

# పిచ్చిమాటలే భాషలా? గెంతులే పరిశుద్ధాత్మకు సాదృశ్యాలా?

**ఒ**కడు షర్రర్రర్రబ్బ అంటాడు, ఇంకొకడు షీనన... షీననన.... అంటాడు. అలాంటి వాడ్ని చూచి ఇంకొకత్తైతే అవే పలుకులు పలుకుతుంది. వీరిని చూచి కొందరు గెంతుతుంటారు. అనేక చోట్ల ఇట్టి వింత వింత సిత్రాలు మీ దృష్టికి వచ్చే ఉంటాయి. నిజంగా అవి భాషలా? గెంతులు, పడిపోవడాలు పరిశుద్ధాత్మకు సాదృశ్యాలా? క్రైస్తవేతరులనేకులు వీరిని పిచ్చివాళ్లలా జమకడ్తూ మాట్లాడుతూ విమర్శించుట అనేక చోట్ల చూడగలమని అనేక మంది క్రైస్తవులు తమ బాధను వ్యక్తపరుస్తున్నారు. ఈ విషయమై బహిరంగంగానే అనేక చోట్ల చర్చలు జరుగుతున్నాయి. అయితే లేఖనాల్లో గల సత్యమేంటి? ఈ విషయంలో పరిశుద్ధ గ్రంథం ఏం చెబుతుంది? తదితర అంశాలు కూలంకషంగా వివరించబడుతుంది.

**'CHRISTAVANAADU'** App @ GOOGLE PlayStore

## క్రైస్తవ పుస్తక పేపర్ల సాహిత్యంలో క్రైస్తవనాడు పేపరు ఓ నూతన ఒరవడి సృష్టించిందనుట నిర్వివాదాంశం

# తెలుగు రాష్ట్రాల్లో ప్రథమం

**దేవుని మాటలను విని ఆచరించువారు తలగానే ఉంటారు గాని తోకగా ఉండరన్నది దేవుని వాగ్దానం. ఆ వాగ్దానాన్ని 'క్రైస్తవనాడు'కూ వర్తింపజేసిన దేవునికి స్తోత్రం.**

❑ ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామములతో లోకానికి ఘనంగా చాటుతున్న ఎడిటర్ గల పేపరు **'క్రైస్తవనాడు'**.

❑ పరిశుద్ధ గ్రంథానికి సైన్సు అతీతంకాదన్న సత్యాన్ని తమ రచనలతో విశదీకరించి రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది హృదయాలను రంజింపజేస్తున్న తండ్రీకొడుకులు (వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజు) గల పేపరు **'క్రైస్తవనాడు'**.

❑ క్రైస్తవ పేపర్లలో సమకాలీన రాజకీయ వార్తా విశ్లేషణలతో పరిపాలనా విషయాలను జోడించి ప్రచురిస్తున్న తొలి పేపరు **'క్రైస్తవనాడు'**.

❑ లోకోక్తులు, టిప్స్‌ను క్రైస్తవ పాఠకులకు పరిచయం చేసిన పేపరు **'క్రైస్తవనాడు'**.

❑ సంఘాల్లోను, సభల్లోనూ ఎంత గొలప్పవారిగా పరిగణింపబడినా వారి బోధల్లో గల తప్పులను ఎత్తి చూపి 'చాకిరేవు' శీర్షిక ద్వారా సరిచేయుటకు పూనుకొంటున్న పేపరు **'క్రైస్తవనాడు'**.

❑ 'దేవుని జ్ఞానం చెప్పినదేమనగా' శీర్షికలో అనేక దైవాత్మ సంగతులను అలవోకగా వివరిస్తూ ఆత్మాభిషేకం గల వారు పరిశుద్ధ గ్రంథాన్ని ఎలా బోధిస్తారో రుచిచూపిస్తున్న పేపరు **'క్రైస్తవనాడు'**.

❑ అనేకమంది మీటింగుల వివరాలను వీలున్నంతవరకు అనేక సార్లు ఉచితంగా క్రీస్తు ప్రేమనుబట్టి ప్రకటించిన.. ప్రకటిస్తున్న తొలి పేపరు **'క్రైస్తవనాడు'**.

❑ తన పాఠకులకు దైవాత్మ సంగతులెలా ఎరగాలో నేర్పుతుందేగాని ధనం సంపాదించుట ఎలా అన్నది నేర్పని పేపరు **'క్రైస్తవనాడు'**. ఎందుకంటే ఆ సంగతి క్రైస్తవనాడుకే తెలియదన్నది అతిశయోక్తి కాదు.

❑ చందాదారులకు పెళ్లి, పుట్టిన, స్మారక రోజుల ప్రకటనలను ఉచితంగా వేస్తామని ప్రకటించిన తొలి పేపరు **'క్రైస్తవనాడు'**.

❑ దేవుని కృప వలన చందాదారులు రాష్ట్రాలు దాటి ఉన్నా ఏనాడూ చందాల కోసం వారికి ఫోన్/ఉత్తరం ద్వారా సంప్రదించని పేపరు **'క్రైస్తవనాడు'**.

❑ కొందరు చందాదారులైన పాఠకులు ఎదురైనా వారిని చందాలు కట్టండి అని అడగని మేనేజుమెంట్ గల పేపరు **'క్రైస్తవనాడు'**.

(అందుకుక్కారణం వారు దేవుని పిల్లలు! వారిని అడగనవసరం లేదన్నది మాకు తెల్సు. మేమూ దేవుని పిల్లలమే గాబట్టి! దేవుని పిల్లలు ఒకరికొకరు క్షేమాభివృద్ధి కలిగించుకొంటారన్నది పరిశుద్ధ గ్రంథమిస్తున్న భరోసా. అది మా పూర్తి విశ్వాసం. అందువల్లే మేము అడగము. అడగకమునుపే ఇచ్చే దేవున్ని కలిగున్నవారు అడక్కమునుపే ఇస్తారని బాగుగా ఎరిగినవారం.)

❑ మీ చందాలు లేకుంటే పేపరు నడపడం కష్టం, నెలకు ఇంత, అంత పంపండి లేక జీవిత చందా పంపండి అనే ప్రకటన వెలువరించని తొలి పేపరు **'క్రైస్తవనాడు'**.

**(దానిక్కారణం రేపటి గురించి చింతించవలదన్న ప్రభువుమాటే మాకు శిరోధార్యం.)**


*LAST CHANCE TO JOIN*

**MBBS / MD, IN PHILIPPINES FOR 2018**

***Pay only Rs.2,50,000/-*** *(Including College fee, Visa Process, Flight Tickets & Etc.).*

**We will take the Students to join in this month of November. NEET exam not required.**

***Golden Chance Hurry up. Only few seats Available.***

*Please contact for immediate Admission and more details* :

***M.Joshua & Danielson***

**+91 9866 060 731** (Whatsapp also same number)

***New Hope Educational Consultancy***

***Address : Deepthisree Nagar, Madinaguda, Hyderabad.***




Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.